



గురుకుల పాఠశాలలో నూతన వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే కాటసాని

వసతి గృహ సముదాయం ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామంలోని గురుకుల పాఠశాలలో రూ.1.61 కోట్ల నాబార్డు నిధులతో నూతనంగా నిర్మించిన వసతి గృహ సముదాయాన్ని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తూ విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లడం చాలా సంతోషకరమని అన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి అత్యున్నత ప్రమాణాలతో కూడిన జూనియర్ కళాశాలలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రహరీ గోడ నిర్మాణానికి కూడా అనుమతులు వచ్చాయని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్.ప్రభాకర్ రెడ్డి, సర్పంచి అనూష, ఎంపిపి కె.తిప్పన్న, జడ్‌పిటిసి బి.రంగనాథ్ గౌడ్, తహశీల్దార్ సిహెచ్.శివప్రసాద్, ఎంపిడిఒ ఎ.శివనాగప్రసాద్, ఎస్ఎస్ఎ పిఒ వేణుగోపాల్, డిప్యూటీ డిఇఒ ఎన్.హనుమంత రావు, ప్రిన్సిపల్ మల్లిబాష, ఎంఇఒ వై.సునంద పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం..

- ప్రభుత్వ పాఠశాలల్లో 'పది'లో అందరూ ఉత్తీర్ణత సాధించేలా చర్యలు
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు, అధికారులు పని చేస్తున్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక కూడా రూపొందించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టారు..



కర్నూలు మిలటరీ కాలనీ పాఠశాలలో నైట్ విజన్ కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న డిఇఒ రంగారెడ్డి

విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకమైనది. ప్రభుత్వ పాఠశాలలన్నీ వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకు తగిన విధంగా ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. ఆ మేరకు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి 31,766 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు హాజరుకానున్నారు. అందులో ప్రభుత్వ పాఠశాలల ద్వారా 22,791 మంది విద్యార్థులు, ప్రయివేటు పాఠశాలల ద్వారా 8,975 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. గతంలో కలెక్టర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో, మండల విద్యాశాఖ అధికారులతో పదో తరగతి పరీక్ష ఫలితాలపై వర్క్ షాప్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఏ ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. పరీక్షా ఫలితాల్లో కూడా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక కార్యచరణ ఇచ్చారు. పాఠశాలల్లో ఎవరైతే వెనుకబడినటువంటి విద్యార్థులు ఉంటారో వారిని గుర్తించి ప్రత్యేకంగా ఏ సబ్జెక్టులలో వెనకంజలో నిలిచి ఉంటారో ఆ సబ్జెక్టులో మరింత తర్ఫీదును సంబంధిత ఉపాధ్యాయుడి ద్వారా ఇప్పిస్తున్నారు. విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడమే కాకుండా మోడల్ టెస్టులను కూడా నిర్వహిస్తున్నారు. దాంతో పాటు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. విజయ దీపిక మెటీరియల్‌ను అందించి దాని ద్వారా ప్రాక్టీస్ చేయిస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యతనిస్తూ సాయంత్రం స్నాక్స్‌ను కూడా అందిస్తున్నారు.

ఇంటి వద్ద చదువుతున్నారా? లేదా?

పదో తరగతి విద్యార్థులు పాఠశాలలోనే కాకుండా ఇంటి వద్ద కూడా చదివేందుకు విద్యా శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థులు ఇంటి వద్ద చదువుతున్నారా? లేదా? అనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రధానోపాధ్యాయుల మొదలు ఎంఈవో, డిఈవో వరకూ నేరుగా విద్యార్థుల ఇళ్ల వద్దకే వెళుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. విద్యార్థులను గ్రేడులుగా విభజించి సి, డి గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారు. నైట్ విజన్ పేరుతో వారికి ప్రత్యేక స్టడీ హవర్స్‌ను కూడా నిర్వహిస్తున్నారు.

ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. కలెక్టర్ పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. అన్ని పాఠశాలల్లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ అన్ని చర్యలు చేపట్టింది. జిల్లాలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు ఉండేలా సర్దుబాటు ప్రక్రియను చేపట్టాము. ఇందులో భాగంగా 70 శాతం పదోన్నతుల ద్వారా 867 మంది ఉపాధ్యాయులకు, 30 శాతం కింద ఉన్న 258 మంది ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించి అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను భర్తీ చేసాం.



- కెవి.రంగారెడ్డి, డిఈఓ.

ఆస్పత్రిలో జీవందన్
వైద్య నిపుణుల కమిటీ తనిఖీలు

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జీవందన్ వైద్య నిపుణుల బృందం మంగళవారం నెఫ్రాలజీ ఒటి, యూరాలజీ ఓటిలతోపాటు కార్డియోథొరాసిక్ సర్జరీ సిటివిఎస్ఒటిను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓటిల ఇన్‌స్పెక్షన్ కమిటీ పర్యటించారు. అనంతరం సిబ్బందికి సంబంధించిన వివరాలు, పారామెడికల్ సిబ్బంది, ప్రత్యేకసేవలు, ఆపరేషన్ థియేటర్లు, బ్లడ్ బ్యాంక్, పరికరాలు, మౌలిక సదుపాయాలు , ఇతర సామాగ్రి మొదలైనవి పరిశీలించారు. మరణించిన దాత కిడ్నీ, గుండె కోసం గుర్తింపు పునరుద్ధరణ కోసం , ఊపిరితిత్తులు లైవ్ డోనర్ కిడ్నీ మార్పిడి విషయాలపై ఆరా తీశారు. అవయవ మార్పిడి కేంద్రం (ఓ టీ సి) కమిటీ గుండె అండ్ ఊపిరితిత్తులు , లైవ్ డోనర్ కిడ్నీ మార్పిడికి సంబంధించి కమిటీ ఇన్స్పెక్షన్ చేసినట్లు ఆసుపత్రి సూపర్డెంట్ జి.నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గుండె అండ్ ఊపిరితిత్తులు , లైవ్ దాత కిడ్నీ మార్పిడి సంబంధించిన వాటికి తనిఖీ చేసి అనంతరం ఆసుపత్రి లో అనువుగా ఉందో సరిపడా పడకల బలం, నిపుణులైన వైద్యులు, నైపుణ్యం కలిగిన సిబ్బంది ఉన్నారో లేదో వారి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. జీవందన్ కమిటీ చైర్మన్ డైరెక్టర్-కమ్-వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ అండ్ హెచ్ఒడి ఆఫ్ నెఫ్రాలజీ మెడికల్ సూపరింటెండెంట్ స్విమ్స్ డాక్టర్ రామ్, డాక్టర్ అలోక్ సామంతరి, జీవందన్ కమిటి సభ్యులు అనస్థీషియాలజీ ప్రొఫెసర్ అండ్ హెచ్ఒడి, స్విమ్స్ డాక్టర్ అలోక్ సామంతరి, డాక్టర్ వినోద్ భాన్, డా ఎన్ అనిల్ కుమార్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర రెడ్డి, ఆసుపత్రి సిఎస్ఆర్ ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ హేమానలిని, హెచ్ఒడిలు డాక్టర్ కొండారెడ్డి, డాక్టర్ సీతారామయ్య, హాస్పిటల్ అడ్మిస్ట్రేటర్స్ డాక్టర్ శివబాల నాగాంజన్, డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.



జిజిహెచ్ ఓటీలను తనిఖీ చేసిన జీవనం బృందంతో ఆసుపత్రి వైద్యాధికారులు

బ్యాంకులను లూటీ చేసిన వారిపై కేసులు పెట్టరు

- పిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శైలజానాథ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దేశంలో రూ.వేలకోట్లు బ్యాంకులసొమ్మును లూటీచేసి మోసగించిన వారిపై కేసులు పెట్టడానికి బిజెపి ప్రభుత్వ పెద్దలకు చేతులు రావడం లేదని పిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శైలజానాథ్ విమర్శించారు. రాహుల్ గాంధీపై మాత్రం తప్పుడు కేసులు నమోదు చేసి ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్యని మండిపడ్డారు. మంగళవారం కర్నూలు డిసిసి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేందుకు ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారన్నారు. మోడీ బెదిరింపులకు రాహుల్ గాంధీ లొంగడు అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీపై ఎన్ని కేసులు పెట్టినా అదరుడు బెదరడు అని స్పష్టం చేశారు. మోడీ వ్యవహరిస్తున్న తీరు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత వ్యతిరేక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. దళితులపై దాడులు , హత్యలు జరుగుతున్నా కేసులు పెట్టేందుకు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం శైలజనాథ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త, ఐఎన్‌టిసి జిల్లా అధ్యక్షులు బి.బతకన్న, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సి బజారన్న, సిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ నాయకులు కె వెంకటలక్ష్మి, వి.ఎల్లమ్మ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శైలజానాథ్

అగ్ని ప్రమాదాలకు చెక్...

ప్రభుత్వ పాఠశాలలకు అగ్నిమాపక పరికరాలు

నాడు నేడు ఫేజ్- 1 కింద మండలంలో 30 పాఠశాలలకు మంజూరు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రభుత్వ పాఠశాలలో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ఇకపై చెక్ పెట్టనుంది. ఈ మేరకు ప్రాథమిక అగ్ని ప్రమాదాలను నివారించడానికి వీలుగా అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం మందూరు చేసింది. ప్రధానంగా అధిక సంఖ్యలో విద్యార్థులు నివసించే కేంద్రంగా పాఠశాలలు ఉండడం, మధ్యాహ్న భోజన పథకం క్రింద స్థానికంగా పాఠశాలల్లోనే వంట వన్డే కార్యక్రమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఏవైనా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం పొంచి ఉంది. దీనికి తోడు అనుకోని సంఘటనలు ఏవైనా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్న అలాంటి వాటిని నివారించాలని ఉద్దేశంతో ఈ పరికరాలను పాఠశాలలకు అందజేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అన్ని రకాల ప్రైవేటు పాఠశాలలో అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలన్న నిబంధన ఉన్న సంగతి తెలిసిందే. ఇదే తరుణంలో ప్రభుత్వ పాఠశాలలోనూ వీటిని తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే మనబడి నాడు నేడు పథకం కింద ఈ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎస్ఎ ద్వారా ఈ పరికరాలను పాఠశాలలకు సరఫరా చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ పరికరాలు కర్నూలు మండలం ఎంఇఒ కార్యాలయ పరిధిలో 30 పాఠశాలలకు ఈ పరికరాలు మంజూరయ్యాయి. ఇదే విషయాన్ని కార్యాలయ సిబ్బందిని సంప్రదించగా ఇప్పటికే గత నాలుగు రోజుల నుంచి వివిధ పాఠశాలలకు పంపిణీ చేస్తున్నామని ఎంఇఒ విజయభాస్కర్ ధ్రువీకరించారు.





విజేతలకు పతకాలు బహూకరిస్తున్న శమంతకమణి

బాలికలు క్రీడల్లోనూ రాణించాలి : శమంతకమణి

ప్రజాశక్తి- కర్నూలు స్పోర్ట్స్

బాలికలు ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడల్లోనూ రాణించాల్సిన అవసరం ఉందని మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నగరూరు శమంతకమణి సూచించారు. కర్నూలు మాధవనగర్‌లో ఉన్న నారాయణ స్కూల్ టైక్వాండో క్రీడల్లో పథకాలు సాధించిన విద్యార్థులకు అండర్ 14 విభాగంలో అండర్ 17 విభాగంలో స్పోర్ట్స్ అథారిటీలో నిర్వహించిన మహిళల ఆత్మ రక్షణకు సెల్ డిఫెన్స్ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు మార్కెట్ మార్డు మాజీ చైర్మన్ నగరూరు శమంతకమణి విద్యార్థులకు పథకాలు బహూకరించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిలు అన్ని రంగాల్లో రానిస్తున్నారని అలాగే అన్ని క్రీడల్లో రాణించాలన్నారు. బాలికలకు తల్లిదండ్రుల తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. అందుకు కృషి చేస్తున్న తల్లి దండ్రులకు, పాఠశాల యాజమాన్యానికి శిక్షణ ఇచ్చిన మాస్టర్లకు ఆమె అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల అధినేత ఎజిఒ రమేష్ , ఆర్ఐ దుర్గా లక్ష్మి, ప్రిన్సిపల్ అల్తాఫ్ , తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పొలంబడి క్షేత్ర దినోత్సవంలో రైతుల అసహనం

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని గుం డ్రేవుల, యనగండ్ల రై తులకు ఎఒ మల్లేష్ కుమార్ మంగ ళవారం పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వ హిం చారు. జిల్లా వ్యవసాయ అధికారులు ఎడిఎ సాలురెడ్డి, డిఆర్‌సి వెంక టేశ్వర్లు హాజరై రైతులకు అవసరమైన మందులు, ఎరువులు, విత్తనాలు వంటి వాటితో పాటు సబ్సిడీ పథకాలనుద్దేశించి వివరించారు. ఇక్కడే ప్రభుత్వం నుండి సకాలంలో ఏవి అందడం లేదని, అందేలోపు ప్రయోజనం లేకుండా పోతోందని రైతులు వాపోయారు. సచివాలయం వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉండరని రైతులకు ఎక్కడ మేలు జరుగుతోందని అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆధునిక విత్తన పద్ధతులపైన, విత్తన చట్టం పైన సిబ్బందికి కనీస అవగాహన లేదని అందులో భాగమే నకిలీ విత్తనాలతో నిండా మునిగి పోయామని ఆవేదనను వ్యక్తపరిచారు. ఇలా వచ్చి చెప్పినవే చెప్పకండని అధికారులతో పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

- ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలి
- వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పెండింగులో ఉన్న ఉపాధి బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఓర్వకల్లు మండలం హుసేనాపురంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న పరిశీలించి కూలీలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు చేసి మూడు నెలలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం రూ.30 వేల కోట్లకు తగ్గించిందని విమర్శించారు. కూలీలను పొమ్మనలేక పొగ పెట్టినట్టు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇన్ని రోజులైనా బిల్లులు రాకపోతే కూలీలు ఏ విధంగా వారి జీవనాన్ని కొనసాగిస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కార్యక్రమం ఉంటుందని, ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి 200 రోజులు పనులు కల్పించి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని, సంవత్సరానికి రూ. లక్ష కోట్ల నిధులు సాధించుకోవడానికి మీరందరూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, పనుల వద్ద సౌకర్యాలు కల్పించి మజ్జిగ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి వ్యవసాయ కార్మికులు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎ రమేష్, వెంకటేశ్వర్లు, మేట్లు,కూలీలు పాల్గొన్నారు.



హుస్సేనాపురంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాగన్న

జర్నలిస్టుల స్థలాలపై మట్టి మాఫియా కన్ను

-ఎథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్న వైనం
-నియంత్రించని రెవెన్యూ యంత్రాంగం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జర్నలిస్టు స్థలాల్లో మట్టి మాఫియా అక్రమ తవ్వకాలను చేపడుతుంది. గత కొన్ని రోజులుగా మట్టి మాఫియా తవ్వకాలు చేపడుతున్నా రెవెన్యూ అధికారులు మాత్రం నియంత్రించడం లేదు. మట్టి మాఫియా ఆగడాలను అడ్డుకట్ట వేయాలని కోరుతూ జర్నలిస్టుల ఆందోళన బాట పట్టారు. కర్నూలు నగర శివారులోని జగన్నాథ గట్టు సమీపంలో దిన్నదేవరపాడు గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 478 పరిధిలోని 15.5 ఎకరాల్లో జర్నలిస్టులకు అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం స్థలాలను కేటాయించింది. కర్నూలు డిస్టిక్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ రాష్ట్ర ప్రభుత్వం నుండి అప్పటి మార్కెట్ విలువ ప్రకారం కొనుగోలు చేసింది. దాదాపుగా 260 మంది జర్నలిస్టులు ఇక్కడ స్థలాలను మార్కెట్ విలువ ప్రకారం డబ్బులు చెల్లించి కొనుగోలు చేశారు. అయితే ఈ జర్నలిస్టు కాలనీని అభివద్ధి చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఇందులో భాగంగా ఇటీవల కాలంలో మట్టి మాఫియా కన్ను జర్నలిస్టుల ఖాళీ స్థలాలపై కన్ను వేసింది. ఇప్పుడు ఏకంగా జర్నలిస్టుల స్థలాల్లో అక్రమంగా మట్టిని తవ్వకాలను చేపడుతూ అక్రమాలకు పాల్పడుతుంది. గత కొన్ని రోజులుగా మట్టి మాఫియా చేపడుతున్న తవ్వకాలను నిలువరించాలని జర్నలిస్టులు జిల్లా అధికార యంత్రాంగాన్ని విన్నవించారు. రెవెన్యూ అధికారులు మట్టి మాఫియా చేపడుతున్న ఆగడాలను అడ్డుకట్ట వేయడం లేదు. ఈ మేరకు బుధవారం జర్నలిస్టు సంఘాలు కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టేందుకు సన్నద్ధమయ్యాయి.



జర్నలిస్టుల స్థలాల్లో మట్టి తవ్విన ప్రదేశం

జర్నలిస్టుల స్థలాల్లో మట్టి తవ్వకాలు నిలిపివేయాలి
ఎస్కే మహేష్ సెక్రటరీ కర్నూల్ డిస్టిక్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ

జర్నలిస్టుల స్థలాల్లో చేపడుతున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలి. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలి లేకపోతే ఆందోళన చేపడతాం

అక్రమ తవ్వకాలు అడ్డుకట్ట వేయాలి: కెవి. శ్రీనివాసులు జిల్లా ధ్యక్షుడుఎపిడబ్ల్యుజెఎఫ్

జగన్నాథ గట్టు సమీపంలో ఉన్న జర్నలిస్టుల స్థలాల్లో మట్టి మాఫియా చేపడుతున్న అక్రమ తవ్వకాలు వెంటనే అడ్డుకట్ట వేయాలి. అధికారుల స్పందించకపోతే కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్నాం.



ఆసరా చెక్కును అందజేస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

వైసిపి మహిళలకు పెద్ద పీట

పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

ప్రజాశక్తి-క్రిష్ణగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న వైఎస్ఆర్ ఆసరా అక్క చెల్లెమ్మలకు ఒక వరమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. క్రిష్ణగిరి మండల కేంద్రంలో వైఎస్ఆర్ ఆసరా మూడోవిడత ఎపిఎమ్ దాసన్న అధ్యక్షతన జరిగిన సంబరాలలో ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడారు. మహిళలకు వైఎస్ఆర్ ప్రభుత్వం ఆసరాతో అక్క చెల్లెమ్మలకు పెద్దపీట వేసిందన్నారు. ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నవ రత్నాలలో భాగంగా మన అక్క, చెల్లెమ్మల పొదుపు సంఘాల బ్యాంకు రుణాల మొత్తం సొమ్మును నాలుగు దఫాలుగా నేరుగా మన సంఘం పొదుపు ఖాతా ద్వారా అందిస్తారని తెలిపారు. ఈ పథకం ద్వార క్రిష్ణగిరి మండలంలో 414 సంఘాలకు గాను 4089 మంది లబ్ధిదారులకు రూ.1 కోట్ల 87 లక్షల 86వేలు లబ్ధి చేకూరిందన్నారు. క్రిష్ణగిరి మండల అధ్యక్షులు డాక్టర్ వెంకట్రాంరెడ్డి, జడ్‌పిటిసి కెసి సుభాషిని, ఎమ్మార్వో పురుషోత్తం. ఎంఎంఎస్ మండల అధ్యక్షురాలు సరోజ, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక ఐఎన్‌టిఎస్ఒ నిర్వహించిన ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కర్నూలు జోన్ నుండి ముగ్గురు విద్యార్థులు ల్యాప్ ట్యాబ్లు, 20 మంది విద్యార్థులు ట్యాబులను సాధించారని విద్యాసంస్థల డైరెక్టర్ నీలిమ పేర్కొన్నారు. 125 మంది విద్యార్థులు టాప్ 5 ర్యాంకులను సాధించగా 2251 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారని ఎజిఎం సురేష్ కుమార్ పేర్కొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి -కర్నూలు క్రైమ్



కర్నూలు నగరంలోని 1వ వార్డ్ లో ఉన్న బుడ్డ బుడి మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ పాల్గొన్నారు. మస్జీద్ పెద్దలతో కలిసి దువా చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక 1వ వార్డ్ కార్పొరేటర్ షాషా వాలి, గఫార్ ఖాన్, రియాజ్ బాబా, షబ్బీర్, రసూల్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

పోరాట ప్రదర్శనను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

ఏప్రిల్ 5న కార్మిక, కర్షక ఢిల్లీ పోరాట ప్రదర్శనకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, కనీస పింఛను రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకు, కార్మిక, కర్షక హక్కుల కోసం ఏప్రిల్ 5న జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, గోపాల్, ముక్కన్న, వెంకటేష్, మునెప్ప, అజీం ఖాన్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

- ఎంపిపి జూటూరు హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి


ఎంపిపి దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న

వేసవిలో మండల కేంద్రమైన చిప్పగిరితో పాటు ఏ గ్రామాల్లోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఎంపిపి జూటూరు హేమలత మారయ్య సూచించారు. మంగళవారం ఎంపిపి నివాసంలో ఎంపిపి జూటూరు హేమలత మారయ్య 19వ పెళ్లి రోజు వేడుకలను శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించుకున్నారు. ఎంపిపి దంపతులకు అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ... వేసవిలో తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడకూడదని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో నిధులు వెచ్చించి తాగునీటి సమస్యను ఎక్కడికక్కడే పరిష్కరించుకునేలా అధికారులు సమాయత్తం కావాలని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తూ ఆసరా నిధులను విడుదల చేశారని తెలిపారు. మండలంలో త్వరలోనే పొదుపు మహిళలతో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తామన్నారు. లాలూ స్వామి, రాజు, నాని, మురళీ, బాష పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

- ఆదోనిలో క్రైస్తవుల భారీ శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - ఆదోని


శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని క్రైస్తవ సంఘాల సేవకులు, పాస్టర్లు కోరారు. మంగళవారం ఎస్‌కెడి కాలనీ సీయోను ప్రార్థన మందిరం దైవ సేవకుడు ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదోని డివిజన్‌లోని క్రైస్తవ ఐక్య సంఘాలు భారీ శాంతి ర్యాలీ చేపట్టాయి. ఎమ్మిగనూరు సర్కిల్, మున్సిపల్ మెయిన్ రోడ్డు మీదుగా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా దైవ సేవకుడు ప్రకాష్ కుమార్, పాస్టర్లు డాక్టర్ విజయ్, ఎంఎస్.రావు, కల్వరికొండ ఆనంద్ రాజు, జాషువా విక్లీఫ్, ఫిలిప్, ఆల్బర్ట్ మాట్లాడారు. క్రైస్తవ్యం మతం కాదు... మార్గమని తెలిపారు. కొందరు అనవసరంగా క్రైస్తవులపై దాడులకు పాల్పడడం అన్యాయమని చెప్పారు. క్రైస్తవులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దేశాధినేతలు, రాష్ట్ర అధినేతలు, అధికారులు, అధిపతులు, దేశంలోని అందరి క్షేమం కోసం ప్రభుత్వాల కోసం ప్రార్థన చేస్తున్నామని తెలిపారు. అక్కడి నుంచి కొంతమంది పాస్టర్లు సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా టూ టౌన్ ఎస్ఐ చంద్ర, ఎఎస్ఐ నరసయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. పాస్టర్లు ఆల్బర్ట్, తిమోతి, విజయ్, ఆనంద్ రాజు, రవికుమార్, జేమ్స్, ఆంథోని, వి.ఆశీర్వాదం, జయరాజు, దేవదానం, శేషం దేవదాసు, థామస్, జయపాల్, రాజేష్, నీలాంబరం, మధు, రమేష్, మనోహర్, సామ్యేల్, రమేష్, నతానియేలు, సునీల్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా మహిళలకు అండ

- జగన్ హయాంలో మహిళలకే అధిక ప్రాధాన్యత - ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైఎస్ఆర్ ఆసరా పథకం మహిళలకు అండగా నిలిచిందని, జగన్మోహన్‌రెడ్డి హయాంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఉప్పర కల్యాణ మండపంలో వైఎస్ఆర్ ఆసరా చెక్కులను అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డబ్బుతో ఎమ్మెల్యేలను కొని టిడిపి రాజకీయం చేస్తోందని తెలిపారు. ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రూ.2 లక్షల కోట్లు కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి మంచి పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా నేరుగా ప్రజల వద్దకే పథకాలను చేర్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదని కొనియాడారు. వైసిపి మండల కన్వీనర్ బిఆర్.బసిరెడ్డి, భీమిరెడ్డి, ఎంపిపి కేశన్న, వైస్ ఎంపిపి పోలయ్య, పట్టణ జెసిఎస్ కన్వీనర్ బంగి శ్రీరామ్, ఎంపిడిఒ బంగారమ్మ, డిఆర్‌డిఎ వైఎస్ఆర్ క్రాంతి పథం ఏరియా కో ఆర్డినేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మంత్రాలయం : మహిళ సాధికారత కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఆర్థికంగా ఆసరాగా నిలిచారని ఎంపిపి గిరిజమ్మ, వైసిపి రాష్ట్ర యువ నేత వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. స్థానిక దుర్గారమణ కల్యాణ మండపంలో డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు మూడో దఫా మంజూరైన ఆసరా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత ప్రభుత్వంలో రుణాలు తీసుకున్న పొదుపు సంఘాల మహిళలు రుణాలను బ్యాంకులకు చెల్లించవద్దని చెప్పిన చంద్రబాబు నాయుడు వారిపై ఆర్థిక భారం వేశారని తెలిపారు. గుర్తించిన జగనన్న, తీసుకున్న రుణాలను తిరిగి నాలుగు విడతలుగా ప్రభుత్వం నుంచి చెల్లించేందుకు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అందులో భాగంగానే నవరత్నాల్లో ఒకటైన వైఎస్ఆర్ ఆసరా కింద మూడో విడత మంజూరయ్యాయని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళల జీవితాల్లో వెలుగులు నింపి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని, తద్వారా కుటుంబాలకు చేదోడు అవుతారని భావించారని తెలిపారు. ఆసరా డబ్బుతో మహిళలు చిరు వ్యాపారాలకు వినియోగించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని, అప్పుడే జగనన్న కల నెరవేరుతుందని చెప్పారు. అంతకుముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచి భీమయ్య, మాధవరం యువ నాయకులు ఎన్.రామకృష్ణారెడ్డి, ఎంపిడిఒ ప్రభావతి, వైకెపి ఎపిఎం జయశ్రీ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు నాగలక్ష్మి పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో మహిళలకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే


మంత్రాలయంలో మహిళలకు చెక్కు అందజేస్తున్న ప్రదీప్‌రెడ్డి

నందికొట్కూరు బస్సును పునరుద్ధరించాలి

- ప్రయాణికుల విన్నపం

ప్రజాశక్తి- హోళగుంద

నందికొట్కూరు డిపో నుంచి కర్నూలు మీదుగా హోళగుందకు ఆర్‌టిసి బస్సును పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరారు. నందికొట్కూరు డిపో నుంచి ఉదయం 6 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 1 గంటకు హోళగుందకు చేరుకునేదని తెలిపారు. ఈ బస్సును నిలిపేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చికిత్స నిమిత్తం కర్నూలుకు వెళ్లే రోగులు, వ్యాపారులు పేర్కొంటున్నారు. మండలంలోని పుణ్యక్షేత్రమైన ఎల్లార్తి గ్రామంలో వెలసిన షేక్షావలీ దర్గా దర్శనం నిమిత్తం నందికొట్కూరు, ఆత్మకూరు, దోర్నాల తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేదని తెలిపారు. ప్రస్తుతం పరీక్షల సమయమని, మధ్యాహ్నం పరీక్షలు ముగియగానే ఆలూరు నుంచి హోళగుందకు వచ్చే విద్యార్థులకు ఈ బస్సు సౌకర్యంగా ఉండేదని పేర్కొన్నారు. బస్సులను రద్దు చేయడం మంచిది కాదన్నారు. ఈ రోడ్డులో బస్సుల సంఖ్య చాలా తక్కువగాం ఉందని, గతంలో గుంతకల్ డిపో నుంచి కూడా హోళగుందకు ఒక బస్సును నడిపేవారని తెలిపారు. ఆ బస్సును సైతం గత ఐదేళ్లుగా నిలిపేయడంతో ప్రయాణికులు, విద్యార్థులు ఆటోలు, లారీలను ఆశ్రయించి ప్రమాదాల బారినపడుతున్నారని పేర్కొన్నారు. నందికొట్కూరు డిపో మేనేజర్ స్పందించి బస్సును యథావిధిగా పునరుద్ధరించాలని కోరారు.

పొట్టేళ్ల షెడ్డులో విద్యుదాఘాతం

- 20 పొట్టేళ్లు దహనం

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని కున్నూరు గ్రామంలో రైతు ఏర్పాటు చేసుకున్న పొట్టేళ్ల షెడ్డులో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మంటలు సంభవించి 20 పొట్టేళ్లు అగ్నికి ఆహుతైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాల మేరకు... కున్నూరు గ్రామానికి చెందిన చాకలి లింగన్న తనకున్న 5 ఎకరాల పొలంలో సుమారు రూ.2 లక్షలు వెచ్చించి షెడ్డు ఏర్పాటు చేసుకొని పొట్టేళ్ల పెంపకం చేపట్టారు. మంగళవారం సాయంత్రం పొట్టేళ్ల షెడ్డులో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం సంభవించి మంటలు చెలరేగి 20 పొట్టేళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. అలాగే రైతు దాచుకున్న 10 వేరుశనగ బస్తాలు కూడా కాలిబూడిదయ్యాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను నియంత్రించే లోపు షెడ్డు, పొట్టేళ్లు పూర్తిగా కాలిపోయి రైతుకు తీరని నష్టం సంభవించింది. రైతు చాకలి లింగన్నకు సుమారు రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


పూర్తిగా కాలిపోయిన పొట్టేళ్ల షెడ్డు

రాష్ట్రంలో టిడిపి గాలి వీస్తోంది

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి చరిష్మా తగ్గిందని, రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు వైపు చూస్తున్నారని, టిడిపి గాలిలో వైసిపి కొట్టుకుపోవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన స్వగృహంలో పట్టణంలోని అరుణ్ జ్యోతి కాలనీకి చెందిన నాగన్న కుమారుడు శివతో పాటు 100 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరాయి. మీనాక్షి నాయుడు వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు టిడిపికి ముగ్గురు ఎమ్మెల్సీలను కానుకగా ఇచ్చారని తెలిపారు. ప్రతేడాది జాబు క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోగులను ముఖ్యమంత్రి జగన్ మోసం చేశారన్నారు. సంక్షేమం పేరుతో కొందరికే లాభం చేకూర్చి అత్యధికులను ఇబ్బందులకు గురిచేయడం జగన్‌కే చెల్లుతుందని విమర్శించారు. ఇప్పటికే టిడిపి పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. వైసిపిలో ఎంపీ, ఎమ్మెల్యేలకు కూడా కనీస గౌరవం లేదని తెలిపారు. గుణ, గోపాల్, యల్లప్ప, వసంత, ఈరన్న, బాలు, రాము, బాబు, దాస్, ఆటో ఈరన్న, మార్కెడి, భీమా, శంకర్, యల్లప్ప, నాగరాజ్, అర్జున్, రామాంజి, రాఖీ, స్వామి, రామకృష్ణ, బాబ్లీ, రాము, అంజి, బాలు, దీపక్, ఈరన్న, సుబ్బు, ప్రభు ఉన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మీనాక్షి నాయుడు

ఓటమిని జీర్ణించుకోలేక దళిత ఎమ్మెల్యేపై దాడి

- టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

ప్రజాశక్తి - నందవరం

ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైసిపి దిగజారుడు రాజకీయాలు చేస్తోందని టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు హేలహర్వి దావీదు, నందవరం మండల అధ్యక్షులు ముగతి బాలరాజు విమర్శించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. పట్టభద్రులు, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఘోర పరాజయం మూగట్టుకుందని తెలిపారు. ఓటమిని జీర్ణించుకోలేక వైసిపి నాయకులు తాడికొండ నియోజకవర్గ దళిత ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని లక్ష్యంగా చేసుకొని పార్టీ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. కేవలం దళిత ఎమ్మెల్యే కావడంతోనే దాడులు చేయడం సరైంది కాదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నుకున్న ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పార్టీ కార్యాలయంలపై దాడి చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు వైసిపి ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని అధిష్టానానికి తెలిసినా ఏమీ చేయలేకపోయారని తెలిపారు. కేవలం దళిత ఎమ్మెల్యే కావడంతో శ్రీదేవిపై దాడికి పాల్పడ్డారని చెప్పారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఉండవల్లి శ్రీదేవికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే 2024 ఎన్నికల్లో దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మాజీ సర్పంచి దాసు, పులచింత బంగారి, కనకవీడు విజయ్, ఆనంద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకులు


వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

ముగిసిన పంచాయతీ వేలం పాటలు

- రూ.3.63 లక్షల ఆదాయం - డిఎల్‌పిఒ నూర్జహాన్

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మేజర్ పంచాయతీకి వేలం పాటలు ముగిశాయి. మంగళవారం ఆదోని డిఎల్‌పిఒ నూర్జహాన్ బేగం, సర్పంచి హైమావతి, పంచాయతీ కార్యదర్శి రంగనాయకులు ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. ఈ సంవత్సరం వేలంపాటల ద్వారా పంచాయతీకి రూ.3.63 లక్షల ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. ఎ.బడే సాహెబ్ బండి మెట్టను రూ.1.70 లక్షలకు, కమేళా రూ.1.16 లక్షలకు, సంత మార్కెట్ రూ.77 వేలకు గోపాల్ అనే వ్యక్తి వేలంపాడి దక్కించుకున్నట్లు చెప్పారు. గతేడాదితో పోల్చితే ఈఏడాది రూ.23,500 పంచాయతీకి అదనంగా సమకూరినట్లు తెలిపారు. జూనియర్ సహాయకులు సతీష్ కుమార్, సిబ్బంది సుభాన్, మలాంగ్, అనిల్ పాల్గొన్నారు.

వేలం పాటల ద్వారా భారీగా పెరిగిన ఆదాయం


వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం పంచాయతీకి పోటాపోటీగా జరిగిన వేలంపాటల ద్వారా ఆదాయం భారీగా పెరిగింది. మంగళవారం సర్పంచి పాల్ దినకరన్ ఆధ్వర్యంలో డిఎల్‌పిఒ నూర్జహాన్ వేలం పాటలు నిర్వహించారు. కమేళాను ఉపేంద్ర రూ.34 వేలకు, దినసరి మార్కెట్‌ను రూ.18,500కు గురుస్వామి, బండి మెట్టను రూ.4.25 లక్షలకు ఈడిగ వసంత దక్కించుకున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది రూ.1.86 లక్షల ఆదాయం పెరిగిందని పంచాయతీ అధికారులు పేర్కొన్నారు. కేవలం బండి మెట్ట ద్వారానే రూ.1.71 లక్షల ఆదాయం పెరిగింది. ఉప సర్పంచి తిక్కయ్య, కార్యదర్శులు నాగరాజు, ఆంజనేయులు, పాటదారులు వడ్డే రాముడు, వసంత, ముక్కన్న, ఉపేంద్ర, లక్ష్మి, వహీద్, గురు స్వామి, ఈరన్న పాల్గొన్నారు.


పంచాయతీ ఆవరణలో వేలంపాటలు నిర్వహిస్తున్న అధికారులు

ముగిసిన పంచాయతీ వేలం పాటలు

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ పంచాయతీ వేలం పాటలు మంగళవారం ముగిశాయి. బండిమెట్ట, వారపు సంత, కమేలా వేలం పాటలు ముగిశాయి. గత రెండుసార్లుగా వాయిదా పడిన వేలం పాటలు సర్పంచి రంగ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో జరిగాయి. బండిమెట్టను రూ.2.75 లక్షలకు పొట్లన్నగారి వెంకట్రాముడు, వారపు సంతను రూ.1.58 లక్షలకు చాకలి హనుమంతు, కమేళాను రూ.28,500కు రత్నాజీ దక్కించుకున్నారు.

పంచాయతీ వేలం పాటలు వాయిదా...

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు పంచాయతీ పరిధిలోని వివిధ మార్కెట్లకు మంగళవారం నిర్వహించాల్సిన బహిరంగ వేలం పాటలను వాయిదా వేశారు. వేలం పాటలకు వ్యాపారులు తక్కువ మంది హాజరు కావడంతో వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కృష్ణకుమార్, ఇఒఆర్‌డి ప్రకాష్ నాయుడు, సర్పంచి అరుణదేవి తెలిపారు.


వేలం పాటలను వాయిదా వేస్తున్నట్లు తెలుపుతున్న కార్యదర్శి కృష్ణ కుమార్

ఎఐవైఎఫ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- ఎఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి రాజు

ప్రజాశక్తి - కోసిగి రూరల్



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ల లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 31న కర్నూలు నగరంలోని టిజివి లలిత కళా పరిషత్ నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి ఎం.రాజు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతేడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయమాటలు చెప్పిందని, అధికారం చేపట్టిన తర్వాత నోటిఫికేషన్ ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టి ఇంటికి పంపించారని మండిపడ్డారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతేడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించడానికి ఈనెల 31న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్, మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్ర బాబు, లెనిన్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సిద్ధికి, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య హాజరవుతారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పండగలను సామరస్యంగా జరుపుకోవాలి

- రూరల్ సిఐ మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - నందవరం

శ్రీరామనవమి, రంజాన్ పండగలను సామరస్యంగా జరుపుకోవాలని ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. రంజాన్ పండగ ఉపవాస దీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. ఎవరూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా, భక్తి శ్రద్ధలతో, సోదర భావంతో ఉండాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ మహేష్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీమఠం హుండీ లెక్కింపు పూర్తి

- 27 రోజులకు రూ.2,11,95,988 ఆదాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం హుండీ లెక్కింపు పూర్తయినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థమై శ్రీమఠానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో మార్చిలో హుండీలో వేసిన 27 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. లెక్కింపును దేవదాయ శాఖాధికారులు శ్రీమఠం అధికారులు, సేవాదారుల సమక్షంలో హుండీ లెక్కించినట్లు చెప్పారు. నగదు రూపంలో రూ.2,11,95,988 వచ్చినట్లు తెలిపారు. బంగారం 7 గ్రాములు, వెండి 571 గ్రాములు వచ్చిందని పేర్కొన్నారు.





చెరువు కట్ట వద్ద ఉన్న రెస్టారెంట్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

కార్పొరేట్లకు మోడీ ఊడిగం

- అప్పనంగా ప్రభుత్వ రంగ సంస్థల అప్పగింత
- చలో ఢిల్లీని జయప్రదం చేయండి : సిఐటియు నేతలు



చలో ఢిల్లీ పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల, ఉద్యోగుల ప్రజల సమస్యలను పరిష్కారం చేయకుండా కేవలం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అప్పజెప్పి భద్రత లేకుండా చేస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కె మహమ్మద్ గౌస్‌లు విమర్శించారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 44 కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు చేసి 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఎరువుల ధరలు తగ్గించాలని, వ్యవసాయ కార్మికులకు రోజువారి కూలి వేతనం 600 రూపాయలు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనిని చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమంలో జిల్లా నుంచి కార్మికులు, రైతులు, ఉద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కోశాధికారి పి.వెంకట లింగం, నాయకులు జైలాన్, మధు, కార్మికులు పాల్గొన్నారు. **శిరివెళ్ల :** దేశవ్యాప్తంగా రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల చట్టం, విద్యుత్ సంస్కరణల బిల్లును 2022ను రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తలారి రామచంద్రుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని గుండంపాడు, బోయలకుంట్ల గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రైతుల ఢిల్లీ ఉద్యమంలో లిఖితపూర్వకంగా ప్రధాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఏప్రిల్ 5న అఖిలభారత కిసాన్ సభ, అనుబంధ ఎపి రైతు సంఘం, సిఐటియు, వ్యకాసం ఆధ్వర్యంలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో జిల్లాలోని రైతులు, కూలీలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రైతు నాయకులు శ్రీనివాసులు, వ్యకాసం నాయకులు మద్దిలేటి, కోటకొండ భాష, సిఐటియు నాయకులు చిట్టెపురెడ్డి రమణ, నాగార్జున, ఆవులన్న, భాష, సంజీవ రాయుడు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్ పునరుద్ధరణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణ సమీపంలోని చిన్న చెరువు కట్టపై వున్న పర్యాటక రెస్టారెంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణను ఆదేశించారు. మంగళవారం చిన్న చెరువు ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రజలు సాయంత్రం వేళల్లో ఆహ్లాద వాతావరణంలో గడిపేందుకు చిన్న చెరువు కట్టపై రెస్టారెంట్‌ను పునరుద్ధరించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రీన్ కో ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశంలో గుంతలు లేకుండా చదును చేసి పార్కింగ్‌కు అనుకూలంగా తీర్చి దిద్దాలన్నారు. సమీపంలోని సుంకులమ్మ దేవాలయం నుండి చిన్న చెరువు కట్ట మీదుగా రెస్టారెంట్ వరకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ సూచించారు. రెస్టారెంట్ పరిధి ఇరువైపులా, ఖాళీ ప్రదేశంలో కూడా మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. రెస్టారెంట్‌కు చేరువలో ఉన్న చిన్న చెరువులో పిచ్చి మొక్కలు, వ్యర్థ పదార్థాలు లేకుండా మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సహకారంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



రంజాన్ వేళలు
బుధవారం
ఇఫ్తార్ : 6 : 35
గురువారం
సహేరి : 4 : 52

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన

- ఖాదీ బోర్డు డిడి వి.హరికృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఖాదీ బోర్డు డిడి వి.హరికృష్ణ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాలలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని ఆడిటోరియంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన సదస్సు ఖాదీ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని, గ్రామీణ పరిశ్రమ కమిషన్ ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండల వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ, జిల్లా పరిశ్రమ కేంద్రం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని పొందడానికి 18 సంవత్సరాలు పైబడి వయస్సు ఉండాలని, కనీసం 8వ తరగతి వరకు చదువు కలిగి ఉంటే చాలన్నారు. అభ్యర్థులు తమ వివరాలు పొందుపరిచిన నిర్ణీత దరఖాస్తుతో పాటు ప్రాజెక్టు రిపోర్టు, విద్యార్హతలు, రేషన్ కార్డు, సాంకేతిక విద్యార్హతలు, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో సంబంధిత ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి జిల్లా కార్యాలయంలో అందజేయాలని సూచించారు. చిన్న పరిశ్రమల ప్రాజెక్ట్ ఏర్పాటుకు గరిష్టంగా సుమారు రూ. 50 లక్షలు, సేవారంగంలో రూ.20 లక్షల వరకు 35 శాతం సబ్సిడీపై బ్యాంకుల ద్వారా రుణం ఇవ్వనున్నట్లు చెప్పారు. కాబట్టి ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని నిరుద్యోగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ ప్రాంతీయ అధికారి చంద్రశేఖర్, ఖాదీ బోర్డు జూనియర్ ఇన్స్పెక్టర్ రాజు, లలితమ్మ, ప్రసాదు, భాస్కర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఖాదీ బోర్డు డిడి వి.హరికృష్ణ

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - గడివేముల

గడివేముల మండలం గడిగరేవుల- తిరుపాడు గ్రామాల మధ్య కారు, టివిఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం ఢీకొని నంద్యాలకు చెందిన షేక్ ఇలియాస్ (65), నరసింహులు (40)లు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల పట్టణానికి చెందిన షేక్ ఇలియాస్ (65) షేక్ ఇలియాస్‌కు ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, రెండవ భార్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. షేక్ ఇలియాస్ గతంలో నందికొట్కూర్‌లో మిడుతురు వెళ్లే టర్నింగ్ వద్ద బెంగళూరు బేకరి పేరుతో బేకరి షాప్ నిర్వహించేవాడు. రోడ్డు వెడల్పులో రూమ్ కట్ చేయడంతో నంద్యాలలోని సాయిబాబా పేటలో బెంగళూరు బేకరీ షాప్ నిర్వహిస్తున్నాడు. షేక్ ఇలియాస్ కారులో కుమారునితో కలిసి నందికొట్కూరుకు బయల్దేరాడు. అలాగే నంద్యాలకి చెందిన నరసింహులు (40) బొగ్గులైన్‌లో నివాసముంటూ హమాలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఉదయం పని నిమిత్తం నందికొట్కూరుకు టివిఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరుగు పయనమయ్యాడు. గడివేముల మండలం గడిగరేవుల- తిరుపాడు గ్రామాల మధ్య మలుపు వద్దకు రాగానే అదుపు తప్పి ఎదురెదురుగా ఢీకొన్నారు. నరసింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. కారు పొలాల్లోకి దూసుకెళ్లి పల్టీలు కొట్టడంతో షేక్ ఇలియాస్ కూడా అక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఫీవర్ సర్వే వేగవంతం చేయాలి

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రతి ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే వేగవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ ఏఎన్ఎంలను ఆదేశించారు. మంగళవారం ఆయన మద్దూరు పిహెచ్‌సి పరిధిలోని బలపనూరు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నంద్యాల మునిసిపల్ టౌన్ హాల్‌లో నంద్యాల డివిజన్ పరిధిలో ఉన్న అర్బన్, ప్రైమరీ ఆరోగ్య కేంద్రాలు, పిహెచ్‌సిల ఏఎన్ఎం లకు జాతీయ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌సిడి, సిడి సర్వే హెచ్ఎంఐఎస్ పోర్టల్, సిఎస్ఎస్ఎం రిపోర్ట్స్ మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలు టీబీ, రబీఎస్ కె, వెక్టార్ బార్న్ డిసీజ్ తదితర కార్యక్రమాలలో 85 శాతం కంటే తక్కువ పర్సెంటేజ్ ఉన్న వారికి వీలైనంత త్వరగా మెరుగు పరుచుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిఐఒ డాక్టర్ ప్రభావతి దేవి, ప్రోగ్రాం అధికారులు కాంతారావు నాయక్, మల్లికార్జున్ రెడ్డి, జగదీశ్ చంద్ర రెడ్డి, చంద్రశేఖర్, ఎస్ఒ సుజాత, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

- విజేతగా పిఆర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి జట్టు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల సందర్భంగా పిఆర్ బుచ్చి ఓబుల్ రెడ్డి చారిటబుల్ ట్రస్టు, నందన చక్రవర్తి సేవాసమితి ఆధర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం ముగిశాయి. పోటీల్లో మొదటి బహుమతిని నందవరం గ్రామానికి చెందిన పిఆర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి జట్టు రూ.30 వేలు కైవసం చేసుకుంది. రెండో బహుమతి కర్నూల్ స్టేడియం జట్టు రూ.20 వేలు, మూడో బహుమతి ఆత్మకూరు జట్టు రూ.15 వేలు, నాలుగవ బహుమతి నందవరం నందన చక్రవర్తి జట్టు రూ.10 వేలు, ఐదవ బహుమతి వెలుగోడు మండలం వేల్పనూరు జట్టు రూ.5 వేలు, ఆరవ బహుమతి నందికొట్కూరు మండలం ప్రాతకోట జట్టు రూ.2 వేలు గెలుచుకున్నాయి. బహుమతులను చౌడేశ్వరి దేవి దేవస్థానం మాజీ చైర్మన్ పిఆర్.వెంకటేశ్వర రెడ్డి, గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు పి.దశరథ రామిరెడ్డి, నందన చక్రవర్తి సేవాసమితి సెక్రెటరీ పిబి.గణేష్ యాదవ్‌లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో టీం ఆర్గనైజర్లు ఏ.లోకేష్ రెడ్డి, జి.సురేంద్రనాథ్ రెడ్డి, ఎన్. శరత్ చంద్ర రెడ్డి, మిద్దె.సుధాకర్, ప్రశాంత్ రెడ్డి, సి.జి.గోవింద్, డి.ప్రసాద్ యాదవ్, ఓ.ప్రకాష్ యాదవ్, జితేంద్ర రాయల్, చాకలి మధు, పిఆర్.యువసేన టీమ్ సభ్యులు, నందన చక్రవర్తి సేవాసమితి సభ్యులు, వ్యాయామ ఉపధ్యాయులు పిఆర్.పార్థ సారధి రెడ్డి, వెంకటేశ్వర్లు, పి.భాస్కర్ రెడ్డి, డి.హరి కృష్ణ యాదవ్, శ్రీనివాసులు యాదవ్, శేఖర్, మురళి, సాంబ శివ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.



విజేత జట్టుకు నగదు బహుమతి అందజేస్తున్న పిఆర్. వెంకటేశ్వర రెడ్డి



మాట్లాడుతున్న నాయకులు

బిజెపికి రాహుల్ గాంధీ భయం పట్టుకుంది : కాంగ్రెస్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి రాహుల్ గాంధీ అంటే భయం పట్టుకుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ ఆదేశాల మేరకు మాజీ ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీపై పార్లమెంట్లో అనర్హత వేటుకు, రెండేళ్ల జైలు శిక్షకు అక్రమంగా, అన్యాయంగా కార్యక్రమానికి పాల్పడిన బిజెపి చర్యలకు మంగళవారం స్థానిక కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణను చూసి బిజెపికి వణుకు పుట్టుకుందన్నారు. ఆదాని అక్రమాలను ప్రశ్నించినందుకు రాజకీయ కుట్రతో, కక్షతో లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు వేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి కేంద్ర, రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు, ఆళ్లగడ్డ సమన్వయ కర్త గంధం మల్లేశ్వర్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ శంసుల్ హాక్, రుద్రవరం, చాగలమర్రి మండలాల అధ్యక్షులు శ్రీనివాసులు, పాపాజి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంజీవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపు విధానాలు తగదు

- సిపిఐ (ఎంఎల్)ఆర్ఐ

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాధింపు విధానాలు అవలంభించడం తగదని సిపిఐ(ఎంఎల్) పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సగటు ఉద్యోగి కళ్ళలో ఆనందం చూడడం కోసమే పని చేస్తానని, వారికి అందాల్సిన కరువుభత్యం పెండింగు లేకుండా సకాలంలో చెల్లిస్తామని చెప్పారన్నారు. ఈహెచ్ఎస్ కింద సరైన వైద్యం అందేలా చేస్తానని, ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించి ఇస్తామని, సిపిఎస్ పెన్షన్ స్థానంలో పాత పెన్షన్ పద్ధతిని అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే అమలు చేస్తామని ప్రకటించి అందలం ఎక్కగానే ఇచ్చిన ఒక్క హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆర్‌బికెలను జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని గోపవరం, గాజులపల్లె రైతు భరోసా కేంద్రాలను నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి జయదేవ్ మంగళవారం తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రాల గోడౌన్లలో ఉన్న ఎరువులు, స్టాక్ రిజిస్టర్‌లో ఉన్న ఎరువుల పరిమాణానికి సరిగ్గా ఉన్నాయా అని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలో ఇప్పటివరకు 1390 మెట్రిక్ టన్నుల రసాయన ఎరువులను రైతులకు పంపిణీ చేశామన్నారు. ఇంకా 27 టన్నుల ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు ఏప్రిల్ నెలలో రైతు భరోసా కేంద్రాల గోడౌన్లలో ఎరువులను ముందుగానే అందు బాటులో ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల సహాయ వ్యవసాయ సంచాలకులు డి రాజశేఖర్, మార్క్ఫెడ్ అసిస్టెంట్ మేనేజర్ అనూష, హబ్ మేనేజర్ ఉషా రాణి, మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వర రెడ్డి, ఆర్‌బికెల సిబ్బంది హరిత, పల్లవి, ఇంద్రాణి పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న జిల్లా అధికారి



బిటి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

ప్రగతి పథంలో గ్రామాలు : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల పరిధిలోని జీడిపల్లి గ్రామ పంచాయతీ ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నదని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జీనపల్లె గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలను వారు ప్రారంభించారు. అంతకుముందు వారికి సర్పంచి దగడ మహేశ్వరి, సీనియర్ నేత రాజరెడ్డి, యువ నేత కైప రఘు నాథ్ రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. స్థానిక సచివాలయంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను సర్పంచి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి వసీం, మందాల శివారెడ్డి, నరసింహ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు, వైసిపి సీనియర్ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : ప్రజల వద్దకే పాలను తీసుకురావడం కోసం వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి నూతన సచివాలయాలను నిర్మిస్తుందని శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఉయ్యాలవాడ మండలంలోని మాయలూరు, సుద్దమల్ల, ఆర్.జమలదిన్నె గ్రామాల్లో నూతన సచివాలయ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివద్ధి కోసమే ప్రభుత్వం రూ.40 లక్షలు ఖర్చు చేసి నూతన భవనాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సాయి రెడ్డి, పల్లె మద్దిలేటి రెడ్డి, ఆవుల ప్రసాద్, ఎంపిపి బుడ్డా భాగ్యమ్మ, జెడ్పిటిసి పుణ్యవతి, వైసిపి నాయకులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, హారికట్ల శివరామకృష్ణారెడ్డి, కోలూరు రామకృష్ణారెడ్డి, కందుల వెంకటసుబ్బారెడ్డి, గజ్జల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శిరివెళ్ల : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న నాయకులు



ఉయ్యాలవాడ మండలంలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ గంగుల

వైసిపి పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి : గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వైసిపి పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి ప్రగతి సాధించిందని శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రరెడ్డిలు తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఓబులంపల్లిలో రూ.17.50 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లీనింగ్ సెంటర్‌ను, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను జడ్పిటిసి రాచంరెడ్డి లక్ష్మీదేవి, గ్రామ నాయకులు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే పేరాయి పల్లె మెట్ట జాతీయ రహదారి నుంచి దొర్నిపాడు మండలం కొండాపురం వరకు రూ.95 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును, బత్తులూరులో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి గ్రామాలు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో నిధులు కేటాయించి పనులు చేయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ లక్ష్మీ నరసింహులు, ఏఈ కమాల్ సాహెబ్, ఎంపిడివో సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ శివరామిరెడ్డి, కొండాపురం సర్పంచి మాధవి లత, పేరాయిపల్లె, గోపాలపురం సర్పంచులు నాగ లక్ష్మమ్మ, రామలక్ష్మమ్మ, ఓబులంపల్లి సర్పంచి మౌల కాశీం, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, యాదవాడ సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత మాటలను నమ్మొద్దు : ఎమ్మెల్యే

- పొదుపు మహిళలకు ఆసరా కొండంత అండ : ఎంపిపి

ప్రజాశక్తి - అవుకు

తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మంగళవారం అవుకు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైయస్సార్ క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపిపి చల్లా రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, ఉప సర్పంచి చల్లా రఘునాథరెడ్డి, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ చల్లా భాస్కర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పసుపు కుంకుమ ఎరచూపి ప్రజలను మరొకసారి మోసం చేయాలని చూశారని, రాష్ట్ర ప్రజలు ఆ మోసాన్ని తిప్పి కొట్టి సిఎంగా జగన్మోహన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని గుర్తు చేశారు. ఎంపిపి చల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు చేయని పథకాలను కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎపిలో అమలు చేయడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. జడ్పిటిసి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి మాట్లాడారు. అనంతరం వైఎస్ఆర్ ఆసరా పథకం కింద లబ్ధి పొందిన పొదుపు మహిళలకు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముక్కామల పుల్లారెడ్డి, వైసిపి నాయకులు మోట్ల రామిరెడ్డి, చల్లా సాయి చైతన్య రెడ్డి, చెన్నప్ప, రామవరం తిమ్మయ్య, రామవరం మనోహర్, చిన్న కంబగిరి స్వామి, గ్రామైక్య సంఘం మహిళా మండలి సభ్యులు, అధ్యక్షులు, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



కార్యక్రమానికి హాజరైన మహిళలు

31న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండల పరిధిలోని హెచ్ కొటాల గ్రామంలో ఈ నెల 31వ తేదీన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా గ్రామ ప్రజలందరికీ స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ 25000, రెండవ బహుమతి రూ.15000, మూడో బహుమతి రూ.8000లను, గ్రామ పెద్దల సమక్షంలో బహుకరించడం జరుగుతుందని అన్నారు. కబడ్డీ పోటీలలో పాల్గొనే జట్లు ఈనెల 30వ తేదీ సాయంత్రం లోపల రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని గ్రామ పెద్దలు తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వర్ రావు

30న సిపిఎం కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వర్ రావు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఈనెల 30వ తేదీ సిపిఎం కార్యాలయం శంకుస్థాపన కార్యక్రమానికి సిపిఎం, ప్రజా సంఘాల కార్యకర్తలు నాయకులు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులు కె భాస్కర్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, పి ఫకీర్ సాహెబ్, టి గోపాలకృష్ణతో కలిసి ఎం. నాగేశ్వర రావు విలేకరులతో మాట్లాడారు. సిపిఎం కార్యాలయము శంకుస్థాపన కార్యక్రమం ఈనెల 30వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు నందికొట్కూరు శ్రీనంది కాలేజీ సందులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కార్మికుల సమస్యలపై సిపిఎం నిత్యం పోరాటాలను చేస్తోందన్నారు. ప్రజా ఉద్యమాలకు ఉపయోగపడే సిపిఎం నియోజకవర్గస్థాయి కార్యాలయ నిర్మాణ శంకుస్థాపనానికి అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - పగిడ్యాల

ఉరి వేసుకొని జుబేర్ (22) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పడమర ప్రాతకోట గ్రామంలో మంగళవారం తెలవారు జామున చోటు చేసుకుంది. ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జుబేర్ డిగ్రీ వరకు చదువుకోని జులైగా తీరుగుతూ ఆటో నడుపుతున్నాడు. ఇంత చదువు చదువుకోని ఆటో నడపుతు జులైగా తిరుగుతున్నావ్ ఏదైనా ఉద్యోగం చుసుకోవచ్చుకదా అని తల్లిదండ్రులు మందలిం చారు. దీంతో జుబేర్ మనస్తపానికి గురై మంగళవారం తెల్లవారుజామున గ్రామంలోని చిన్న మసీదులోని బాతురూంలో ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకునాడని ఎస్ఐ తెలిపారు. జుబేర్ మృతిదేహని పోస్టుమార్టు నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.



కొబ్బరికాయలను తీసుకొస్తున్న దృశ్యం

అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో అమ్మవారికి కొబ్బరి కాయలను సమర్పించారు. చైత్ర మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే శుక్రవారం లేదా మంగళవారం రోజు ముందుగా వస్తే ఆ రోజు అమ్మవారికి కుంభోత్సవం నిర్వహించడం సాంప్ర దాయం. ఈ సంవత్సరం వార్షిక కుంభోత్సవం ఏప్రిల్ 11వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. ఈ మేరకు అమ్మవారికి సాత్విక బలిగా కొబ్బరి కాయలు నిమ్మకాయలు గుమ్మడికాయలు సమర్పించారు. ఇందులో స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి ముగిసిన తర్వాత ప్రతి శుక్రవారం, మంగళవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం నాడు కొబ్బరికాయలు అమ్మవారికి సమర్పించారు. ముందుగా అమ్మవారికి కొబ్బరిపాలతో ఆలయ ప్రదక్షణ నిర్వహించి, అనంతరం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు. లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిరుధాన్యాలపై అవగాహన

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు హైస్కూల్ నందు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు అంగన్వాడి టీచర్లు నాగమణి, శివలక్ష్మి, నాగమద్దమ్మ, నాగమ్మ, చెన్నమ్మ వివరించారు. చిరుధాన్యాలలో పోషక విలువలు అధికంగా ఉంటాయని వాటిలో ఎన్నో విలువైన దానికి కావలసిన విటమిన్స్ లభిస్తాయన్నారు. చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకుంటే రక్త హీనత నుండి కాపాడుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సవ విగ్రహాలకు జల ప్రతిష్ఠ

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని భూమా నగర్‌లో వెలసిన కోదండ రామా లయంలో నూతన శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్స ఉత్సవ విగ్రహాలకు మంగళవారం జల ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆలయంలో ఉదయం నుంచే మండప అభిషేక కార్యక్రమా లు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని మద్దూరు గ్రామంలో సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్ స్వాములు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సచివాలయంలో దళిత కాలనీ సమస్యలపై వినతి పత్రాన్ని ఇచ్చేందుకు ఉదయం 11:30 గంటలకు వెళ్లినప్పటికిని అప్పటికి సచివాలయ ఉద్యోగస్తులు విధులకు హాజరు కాకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

రాగి జావలో పోషకాలు మెండు

ప్రజాశక్తి - పగిడ్యాల

విద్యార్థులకు అందించే రాగి జావలో మంచి పౌష్టికాహారం ఉంటుందని ఎంఇఓ సుభాన్ అన్నారు. మంగళవారం మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపిపి పాఠశాలలో రాగి జావ పంపిణీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతో పాటు వారిని మూడు సార్లు రాగి జావ పంపిని చేస్తుందన్నారు. వారంలో మంగళవారం, గురువారం, శనివారం లలో ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ అందించాడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అందించే రాగి జావలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలుతీసుకుంటమని వంట నిర్వాహకులకు హెచ్చరించారు. మధ్యాహ్న భోజనంలో, రాగి జావ ప్రభుత్వ నిబ్బందనలకు అనుగునంగా నాణ్యతతో పెట్టలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే.. ప్రభుత్వ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

మహిళా సాధికారతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డు నందు మంగళవారం నాడు మూడో విడత ఆసరా పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు టౌన్‌లో సెంటున్నర స్థలం ఇచ్చామని అన్నారు. హైవే మార్గానికి కట్టుకున్న ఇళ్లు పోతున్నాయని న్యాయం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలియజేశారు. మహిళలకు పార్టీ పదవులలో, రాజ్యాంగ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ అందరి ఆశీర్వాదాలు తమప్రభుత్వం మీద ఉండాలని కోరారు. అనంతరం ఆత్మకూరు మండలంకు సంబంధించి 909 పొదుపు సంఘాలకు 4,54,00,000 రూపాయలకు సంబంధించి భారీ చెక్కును మహిళలందరికీ అందజేశారు. అంతకుముందు మూడో విడత ఆసరా ప్రోగ్రామ్‌లో సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని మహిళలం దరికీ మెప్మా సిబ్బంది పుల్లయ్య తెలియజేశారు. అనంతరం మహిళలు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల గురించి తెలియజేశారు. సమస్యలను ఎమ్మెల్యే తక్షణమే పరిష్కరిస్తున్నారని పొదుపు సంఘాల ఐక్య సంఘం లీడర్ దుర్గమ్మ అన్నారు. శిల్పా భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహిళలకు ఎన్నో పథకాలు, సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. జెడ్పిటిసి సభ్యులు శివశంకర్ రెడ్డి, ఎంపీపీ నల్లకాలవ తిరుపాలమ్మ, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా మూరుఫ్, సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఎంపీడీవో మోహన్ కుమార్, ఆత్మకూరు కమిషనర్ శ్రీనివాసరావు, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ అంజాద్ అలీ, జడ్పిటిసి సభ్యులు శివశంకర్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా మురాఫ్, సీనియర్ నాయకులు రషీద్, మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు సుల్తాన్, విజయ్ చౌదరి, సింగల్ చైర్మన్ సింగల్ విండో చైర్మన్ సురేష్, ఎంపీపీ తిరుపాలమ్మ, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, అధికారులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు : మహిళల ఆర్థిక అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం సుండిపెంట రెడ్ల కళ్యాణ మండపం నందు పొదుపు మహిళలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వం పొదుపు మహిళలను రకరకాల మాసాలతో మభ్యపెట్టి మోసం చేసిందన్నారు.

శ్రీశైలం మండలంలో 334 స్వయం సహాయక సంఘాలకు వైఎస్ఆర్ ఆసరా కింద ఒక కోటి 79 లక్షల 55,932 రూపాయలను ఇచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. రాబోవు రోజులలో ఏడు కోట్ల వ్యయంతో నీటి సమస్యను తీర్చనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో మోహన్, స్థానిక తాసిల్దారు రాజేంద్ర సింగ్,స్థానిక వైసిపి నాయకులు భరత్ రెడ్డి, వట్టి వెంకటరెడ్డి,ప్రవీణ్ తేజ, రఫీ, రజాక్, గుండయ్య యాదవ్, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో డ్రగ్, గంజాయి మాఫియా రాజ్యం : భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి మాఫియా రాజ్యమేలుతోందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణగా, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా, మహిళలకు భద్రతగా, పరిశ్రమలు ఉన్న రాష్ట్రంగా అందరూ అనుకునేవారని, ఇప్పుడు గంజాయి, డ్రగ్స్‌కు నిలయమని చెప్పుకుంటున్నారని అన్నారు. ఈ విధంగా పేరు రావడానికి అధికారంలో ఉన్న వైసిపియే కారణమని ఆరోపించారు. పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని కూడా అపవిత్రం చేశారన్నారు. యువతను టార్గెట్ చేసుకొని వారిని గంజాయి, డ్రగ్స్‌కు బానిసలను చేస్తున్నారన్నారు. యువత బాగుంటే ఎక్కడ ప్రశ్నిస్తారో అన్న భయంతోనే వారిని పెడ దోవ పట్టిస్తున్నారన్నారు. యువత మేలుకొని చెడు మార్గాల నుండి దూరం కావాలని పిలుపునిచ్చారు. సీమ ప్రాంతంలో ఒక్క పరిశ్రమను కూడా నెలకొల్పలేకపోయారని, దీంతో యువతకు ఉద్యోగ అవకాశాలు రాలేకపోయాయన్నారు. జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ప్రశ్నించారు. యువత తల్లిదండ్రులు కూడా ఆలోచన చేయాలని, పిల్లల భవిష్యత్తును నాశనం చేసే వారికి బుద్ధి చెప్పాలన్నారు.

అహోబిలంలో మాజీ ఎంపి పూజలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామిని నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న గంగుల ప్రతాపరెడ్డికి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, మనియార్ సౌమ్య నారాయణలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రధానార్చకులు వేణుగోపాలచార్యులు మాజీ ఎంపీ గంగులను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట అమర్ రెడ్డి, కేడీసిసి బ్యాంక్ డైరెక్టర్ నాసారీ వెంకటేశ్వర్లు, ఆళ్లగడ్డ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నాసారి ప్రసాద్ తదితరులు ఉన్నారు. అనంతరం పట్టణంలోని కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో కలిసి సమస్యలు వివరించారు. సమస్యలను పరిష్కరిస్తామని గంగుల వారికి హామీ ఇచ్చారు.

చెంచు కాలనీ సమస్యలు కలెక్టర్ దృష్టికి : ఎంపిడిఒ

ప్రజాశక్తి- పాములపాడు



మాట్లాడుతున్న ఎంపిడిఒ

మండలం లోని వేంపెంట గ్రామపంచాయతీ పరిధిలోని చెంచుగూడెంలో ఎంపీడీవో సుమిత్రమ్మ, సర్పంచ్ మాణిక్యమ్మ, పంచాయతీ కార్యదర్శి తిప్పన్న చెంచుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. వారి జీవన విధానం స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. ప్రధా నంగా మౌలిక వసతులపై ఆరా తీశారు. నీటి సౌకర్యం పుష్కలంగా ఉందని, ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందని గిరిజనులు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. చెంచు కాలనీలో ఉన్న పాఠశాలకు నాడు-నేడు కింద పనులు పూర్తి చేసినప్పటికీ ఫర్నిచర్ రాలేదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. గిరిజనులకు ఇంటి సమస్య ఉందని పక్కా గృహం నిర్మించాలని వారి కోరినట్లు ఎంపీడీవో తెలిపారు. వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వారు తెలిపారు.

పేదల అభివృద్ధే జగన్ లక్ష్యం



మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

పేద ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బత్తులూరుపాడు, యనకండ్ల గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు. బత్తులూరుపాడులో మినరల్ వాటర్ ప్లాంట్‌ను, యనకండ్లలో డ్రైనేజీ కాలువలను, మినరల్ వాటర్ ప్లాంట్‌ను, సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యనకండ్లలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.13 కోట్లతో సంక్షేమ పథకాలను గ్రామ పేద ప్రజలకు అందించినట్లు తెలిపారు. 1985 నుండి తమ కుటుంబానికి యనకండ్ల గ్రామంతో సంబంధాలు ఉన్నాయని, ఈ బంధాన్ని ఎవరూ విడదీయలేరన్నారు. 2019 ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తాము గ్రామంలోకి ప్రచారానికి రాకుండా పోలీస్ బెటాలియంతో అడ్డుకున్నారని విమర్శించారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. నంద్యాల ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కల్వకుర్తి నుండి నంద్యాలకు, నంద్యాల నుండి జమ్మలమడుగుకు నేషనల్ హైవే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జమ్మలమడుగు నుండి కోవెలకుంట్ల, బనగానపల్లె మీదుగా ప్యాపిలికి మరో నేషనల్ హైవేను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివరామయ్య, ఆర్డబ్ల్యూఎస్ డిఇ ఉమాకాంత్ రెడ్డి, ఏఈ సాయి కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరమణ, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, ఎంపీపీ మానసవీణ, వైసిపి నియోజకవర్గ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, తమ్మడపల్లె సర్పంచి వెంకటరామిరెడ్డి, నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, అత్తార్ జాహిద్ హుస్సేన్, బండి బ్రహ్మానంద రెడ్డి, జిల్లెల్ల శంకర్ రెడ్డి, పాతపాడు వెంకటేశ్వర రెడ్డి, బత్తులూరుపాడు రవికుమార్ రెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, సాదుల శివశంకర్ రెడ్డి, బొబ్బల రామ్మోహన్ రెడ్డి, బొబ్బల రాజశేఖర్ రెడ్డి, వడ్డే సుబ్బరాయుడు, సంజీవ గౌడ్, మద్దిలేటి గౌడ్, కుమ్మరి సురేష్ బాబు, ఎర్రగుడి రామ సుబ్బారెడ్డి శేషుడు యాదవ్, చెర్లో కొత్తూరు మాధవరెడ్డి, మస్తాన్ యాదవ్, డొల్లు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మున్సిపాలిటీ పరిధి లోని 22వ వార్డు రైతు నగరంలో రూ. 35 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాల యాలు ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటూ, సమస్యలను పరిష్క రించడానికి మంచి అవకాశం ఉందన్నారు. సచివాలయాలు కొన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయ న్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మార్కెట్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి నాయకులు రామసుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్స్ దుకాణంలో ఎడిఎ విచారణ

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని వాడాల గ్రామంలో ఒకే రైతుకు 50 బస్తాల పైన యూరియా అమ్మిన విషయంపై గ్రామంలోని జ్యోతి ఫర్టిలైజర్స్ షాపును ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వర్ రెడ్డి విచారణ చేపట్టారు. ఈమేరకు మంగళవారం షాపు లైసెన్సును, అమ్మిన బిల్లులను వారు పరిశీలించారు.

అనంతరం మీడియాతో ఏడిఏ ఆంజనేయ మాట్లాడుతూ ప్రాథమికంగా విచారణ జరిపామని, మరింత లోతైన విచారణ జరిపి తగు చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికను పంపనున్నట్లు ఆయన తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ : ఎమ్మెల్యే



ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం వరుసగా క్రమం తప్పకుండా రుణమాఫీ చేపడుతున్నారని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మూడవ విడత వైయస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. నంద్యాల పట్టణ, రూరల్ పరిధిలోని అక్క చెల్లెమ్మలకు 23 కోట్ల 73 లక్షల 80 వేల 319 రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి, సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా, కౌన్సిలర్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలోనే సంతృప్తి : టిడిపి

ప్రజాశక్తి - బేతంచర్ల

సమాజ సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని బేతంచర్ల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఎల్ల నాగయ్య, బేతంచెర్ల పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి అన్నారు. బేతంచర్ల మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వికలాంగులకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే నాలుగు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎల్ల నాగయ్య, షేక్షావలి చౌదరీలు మాట్లాడుతూ వికలాంగుల పట్ల జాలి, దయ చూపడం కాకుండా వారికి సహాయం చేసి ప్రత్యక్షంగా ఆదుకోవడంలో ఎంతో సంతృప్తినిస్తుందని వారు అన్నారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సమాజసేవలో నాయకులు, కార్యకర్తలు ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర చౌదరీ, రవీంద్ర నాయక్, డాక్టర్ మస్తాన్ వలి, సిమెంట్ నగర్ రాముడు, మద్దిలేటి, వాసు, శివుడు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

వైసిపి సీనియర్ నాయకురాలి మృతికి ఎమ్మెల్యే సంతాపం

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని డి వనిపెంట గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మంచా బయ్యన్న సతీమణి ఆదిలక్ష్మమ్మ (58) మృతి పార్టీకి తీరని లోటని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం ఆదిలక్ష్మి గుండె పోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఎంపిటీసి పత్తి నారాయణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్,వైసిపి నాయకులు వెంకట రమణ,వీరయ్య,సుబ్బయ్య,రహమాన్,శ్రీధర్ పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

మంచి మార్కులతో పేరు తేవాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

మంచి మార్కురులు సాధించి పాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావలని ఎంఇఒ సుభాన్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నందమూరి బాలకృష్ణ, మోక్షజ్ఞ సేవ సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిలు,మాస్కులను ఎంఇఒ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యకమానికి ముఖ్యఅతిథులుగా హజరైన ఎంఇఒ మాట్లాడారు. నందమూరి బాలకృష్ణ మోక్షజ్ఞ సేవ సమితి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్ష అట్టలు,పెన్నులు, పెన్సిలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సేవ సమితి అధ్యక్షులు మందారు శ్రీనివాసులు గత ఐదేళ్ళ నుంచి విద్యార్థులకు అవసరమైన పరికాలు పంపిని చేస్తునందుకు ఆయన అభినందించారు. ఈ సంరద్భంగా సేవ సమితి అధ్యక్షులు బండారు శ్రీనివాసులు మాట్లాడారు. టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్రి శివానందరెడ్డి, టిడిపి నందికొట్కూర్ నియోజక వర్గ నాయకులు బండి జయరాజు ఆర్థిక సహకరంతో నందిమూరి బాలకృష్ణ మోక్షజ్ఞ సేవ సమితి పెన్నులు,పెన్సిలు,మాస్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, యోగేంద్రబాబు, స్వామినాథం, టిడిపి మండల కన్వినర్ పలుచాని మహేశ్వరరెడ్డి, బాలకృష్ణ ఫ్యాన్స్ పట్టన అధ్యక్షులు మాసూంబాష,గౌరవ అధ్యక్షులు రహిమాన్,సెక్రటరీ కిషోర్,ట్రెజరి తిక్కయ్య నాగరాజు, త్యాగరాజు,పగడం శేఖర్, మహేష్,రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేస్తున్న ఎంఇఒ



వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

చిన్న గుమ్మడాపురం రోడ్డు పనులను పూర్తి చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు సంగమేశ్వరం ఆర్ అండ్ బి రోడ్డు బస్ స్టాప్ నుండి చిన్న గుమ్మడాపురం వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పూర్తిచేయాలని సిపిఎం నాయకులు పంచాయతీ కార్యదర్శి వినోద్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు ఎన్ స్వాములు, చిన్న గుమ్మడాపురం శాఖ కార్యదర్శి ఎం జ్ఞాన సూర్యుడు మాట్లాడుతూ చిన్న గుమ్మడాపురం గ్రామానికి ఆర్ అండ్ బి రోడ్డు బస్ స్టాప్ నుండి 0.8 కిలోమీటర్ల రోడ్డును 2019 జనవరి రెండో తేదీన రూ.66.70 లక్షల నిధులతో ప్రారంభించారు. మెగా ఇంజనీరింగ్ కంపెనీ వాళ్లు పాత రోడ్డును తవ్వి కంకర మాత్రమే వేసి నిర్మాణాన్ని పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తయిన రోడ్డు నిర్మాణం పనులు నిలిచిపోవడం వల్ల గ్రామంలోకి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్డు పనులను పూర్తి చేసేందుకు మెగా ఇంజనీరింగ్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సంసోన్ స్వాములు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

వసంతోత్సవంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు వసంతోత్సవంతో మంగళవారం ముగిశాయి. చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాలను ఆలయ ఈవో రామానుజన్ ఆధ్వర్యంలో దేవస్థానం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి ఎదురుగా ఉన్న కోనేటిలో వసంతోత్సవం నిర్వహించారు. ఈ నెల 22న ప్రారంభమైన చౌడేశ్వరి బ్రహ్మోత్సవాలు వసంతోత్సవంతో ముగిశాయి.

పోలవరం ఎత్తు తగ్గించకుండా పూర్తి చేయాలి

-సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా పూర్తి చేయాలని, లేకుంటే ఆందోళన ద్వారా ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని కోరుతూ నంద్యాల కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం రెండవ రోజు కొనసాగాయి. ఈ దీక్షలను సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీలను విస్మరిస్తున్న మోడీ ప్రభుత్వం పోలవరంపై రోజుకొక షరతు విధిస్తూ, నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దీక్షలలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఆయా మండలాల నాయకుల, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు కూర్చున్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



దీక్షల్లో మాట్లాడుతున్న ఎన్. రంగనాయుడు

ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

ప్రజా సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నంద్యాల మండలం ఎంపిపి శెట్టి ప్రభాకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎర్రబోలు పురుషోత్తం రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, సర్పంచ్ డోలవతి, ఎంపిటిసి బసవ సుబ్బారెడ్డి, నంద్యాల మండల కన్వీనర్ బసవేశ్వర రెడ్డి, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటరీలు, నాయకులు పాల్గొన్నారు.



అవ్వ తాతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

IN THE COURT OF SENIOR CIVIL JUDGE : DHONE

E.P 01/2022 IN OS 538/2014

G. Jyothi. ...Transferee Decree Holder

V/s

1. P.Subbaiah. ...Original Decree Holder
2. B.Srinivasulu S/o Mahanandaiah, aged about 53 years, Bussinses, R/o H.No.8-1-169-21, Kothapeta, Dhone Town and Mandal, Kurnool Dist.

...Judgement Debtor

Notice to Judgement Debtor U/o 21 Rule 54

పై తెలిపిన Transferee Decree Holder తన Transferee Decree Amount ను రాబట్టుకొనుటకు Judgement Debtor యొక్క Schedule immuable Property ని Attachment చేయడానికి పై కోర్టు నందు పై Execution petition వేసి యున్నారు. పై కోర్టు నందు 13-04-2023 తేదిన వాయిదా కలదు. కావున పై తారీఖున ఉదయం 10.30 గంటలకు స్వతహగా కాని Advocate ద్వారా కాని హాజరు కావలయును లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడం జరుగునని తెల్పడము అయినది.

Schedule

The House Plot bearing no 165 situated in Kurnool Division, Dhone sub Division in sarvey bearing no 313/2, 313/6, 313/7 of Venkatanayunipalli village, Dhone Mazara, Dhone (M), Kurnool District.

Measurments:

Eest : 33 feet wide Road
West : Plot No. 128
North : Plot No. 166
South : Plot No. 164,130
DHr Value :- 3,00,000/-

by court order

G. Madhusudhana Rao,
Advocate for DHr ,
Dhone, Nandyal Dist.
Cell No. 9441733503